# ప్రాణస్నేహితులు

ఏకాంకిక.

రచన; కే. వి. రమణారెడ్డి

ప్రవేశిక:

కాలం: ఉదయం తొమ్మిదిన్నర.

స్థానం; మదరాసులో ఏదోఒక రాచబాటలో ట్రాములుఆగేచోటు.

(పాత్రలు: గంగన్నప్పారావు, ఉల్లాసీదా జమీందారీ కుటుంబంలో పుట్టనేమో పుట్టాడు, కాని వాళ్లనాన్న హయాంలో రైతులు యెదురు తిరిగి జమిందారీని ఖండఖండాలు చేసుకున్నారు. ఇప్పుడు దాదాపు ఏభయ్యేళ్ళయినా పుష్టిపోడిమి మనుషూనగిషీకల శరీరం—ధోవతి—కోటు—కోటులోపల వుల్లన్ స్వెట్టరు - తలకు వులన్ రుమాలు - ట్రాంకోసం యెదురుచూస్తూవుంటాడు, పక్కన తోడిప్రయాణికులు ఐదార్గురుంటారు)

## రంగం ౧

ఒకప్రయాణికుడు · ఎన్నాళ్ళ యీపాడుబండి రాలేదే! టైం అయిపోతుందాది . అయయ్యో!

మరోప్రయాణికుడు: వాడిక్కి బుద్ధీ గడ్డిదానా మేస్తుండాది? లేకపోతే హుడుక్కుసాంబారుదా తాగి అదర బాదరా కొంపమునిగినట్టుదా పరుగుపరుగూ దీసి యెగ్బడి తోసుక్కుంటేమాత్రం యేం ప్రయోజనం వుండాది"

ఇంకో ప్రయాణికుడు · ఏమోయ్, మొన్న నవోదయలో శ్రీశ్రీ విట్ చూశావా?

అతను; శ్రీశ్రీవువాచలోనా? చూశాను చూశాను. ఇవ్వాళ ఒకప్రదేశం కనక చేరుకోవాలంటే నిన్నప్రొద్దునే ట్రాం యెక్కాలనికదూ?

గంగన్నప్పారావు అదిగో వచ్చేసిందిలెండి.

(కలకలం హెచ్చుతుంది కలకలంలోంచి 'ఓయ్ గంగన్నా! ఓహోయ్ గంగడూ!' అని దూరంనుంచి బలంగా కీచుగా కేకవినిపిస్తుంది)

ఒకప్రయాణికుడు. ఏమండిసార్ - మీరుదా నిలుచుకోనుండి పొయ్యారేంటి?

గంగన్నప్పారావు. ఎవరో తగలడ్డారు సరిగా యీక్షణానికి!

(ట్రాం వెడిపోతుంది)

కొత్తమనిషి: చంపేశావ్ గంగన్నా పరుగెత్తలేక దుంపతెగిందనుకో! అంతదూరంలోనే విన్నుపోల్చుకున్నాను—ఓరియిదేమిటి? కొంప దీసి వృద్ధాప్యంలో పడ్డావేమిటి అప్పుడే!—జనప నారపీచు! ఒరి శ్వేతకేశీ శ్వేతకేశీ! బంగారు తండ్రేగదరా నాకోసమే కాచుకున్నట్లు నిలుచుని వున్నావు. నీచేతుల్లో అమాంతంగ వాలిపోయాను. ట్రాం ఎక్కగినక ఏంటేనా నీపాడు పదముత్తుం చేసి వుండకపోదునా?

గంగన్న. (బలవంతంగా లేని నవ్వుతెచ్చి పెట్టుకొని) ఆఫీసుకెళదామని ..

కొత్తమనిషి: ఈ క్రతనవునేస్తాన్ని కనికరించి అయినా, ఆఫీసులాంటి దుర్భరకరోరపదజాలం వాడకు బాబూ!

గంగన్న: ఏమిటీ?

కొత్తమనిషి: నిజం రొటీన్‌లో యిమిడి మరలోపలి మరగా మరికందెనగా ఎలా మారి

పోయి జీవరసం యిగిరించుకున్నావా! అని యీ అల్పుడి సంశయం. ఆఫీసువీడిదృష్టిలో రౌరవం

గంగన్న ; షెహబాస్! మెచ్చుకున్నాం!

కొత్తమనిషి : నేను వస్తానని యెదురు చూస్తుంది పొయ్యావుకదూ ? నీ ముఖభంగిమలు అవలోకించగా, మాకు తెలుస్తున్న దేమనగా, మా రాకవిషయం నీకు తెలిసేతెలీదనియు, మేము నీలినుంచి పిడుగుంటోలి దాపురించితిమనియు, మరియో

గంన్న : ఆ(! లేదులేదు నిజంచెప్పాలంటే,

కొత్తమనిషి : నిన్న సాయంకాలం దిగాను. యోగక్షేమాలు విచారించి రమ్మన్నారు మీ అన్న. ఉభయకుశలోపరి- ఆతర్వాత... తమాషా యేమిటయా అంటే- నీకు నా గంగడికి- నన్ను పరిచయంచేస్తూ వుత్తరం రాస్తానన్నారు మీఅన్న.... 'ఇదేమిటయ్యా మాకు పరస్పర పరిచయంచేసే కర్మేమిటీ, మేము పుటకతోటే ఏకాత్మయొక్క శకలద్వయంగా అవతరించామే' కొట్టుకున్నాం, తిట్టుకున్నాం- కాలేజిజీవితం ' అన్నాను. మీ అన్న క్షేమంగా వున్నాడు, రమణ మహర్షి అనుగ్రహంవల్ల ఒక చిన్న చిక్కు వ్యవహారంలో తగులుకున్నాం. దానిమీదనే యిక్కడికి రావడం తటస్థించింది కాని నీకేమయిందిరా తండ్రీ — శవాకారంగా తయారయ్యావు ? పెళ్ళి పెటాకులు తగలడ్డాయా?

గంగన్న : అలాంటి గడ్డుచిక్కులు ఆ సాయి బాబావారి కరుణాకటాక్షంవల్ల లేవబ్బీ !

కొత్తమనిషి : ప్రయత్నాలా ?

గంగన్న : వెర్రేమిటి? నలభై దాటినతర్వాతా ? ఓరి భగవాన్ కలలోనైనా ఆ పాడుతలపులుంటే, నీ కాళ్ళకింద దూరుతాను,

కొత్తమనిషి : నలభై! నలభయ్యేమిటీ, ఐదో పదిలో పడిపోతున్నాం. వెనక్కితిరిగి చూసికుని ఒళ్ళువిట్టూర్పు. . ఏభై నీజన్మతారీఖు ఏప్రిల్ 1899 అవునా ? ఏప్రిలు 12?

గంగన్న . క్షమించు. మే పద్దెని-మిది-వంద-లా-తొంభై-తొమ్మిది ( స్ఫుటంగా గొలుసు లాగినట్లంటాడు ) నాకన్న నావిషయం నీకే యెక్కువ తెలుసేం? మే 12 1899 కనక 49 సంవత్సరాలా పైకొసూరూ మొగ్గూ....

కొత్తమనిషి : మరి పెళ్ళామే నహీ? నాకుంది తెలుసా? ఒక చిన్న ట్రేజిడీ; వింటే పొట్టచెక్కలవుతుంది. ఈలోగా, నువ్వు భోజనానికి శుభలేఖ పంపావనే అనుకుంటున్నాను, ఎక్కడ మేత, కురుంబావిలాసేనా ?

గంగన్న : ఓరి గడుగ్గాయా, ఆ కురుంబా విలాసంకూడ తెలుసన్నమాట ? ఎప్పుడేనా గతి కావా దాంట్లో ?

కొత్తమనిషి ; నేనా ? లేదులేదు! కర్ణాకర్ణి గానివి...

గంగన్నా . నీ భోజనం విషయం యింటి దగ్గర ఆవిడకు చెప్పిరావాలి మరి!

కొత్తమనిషి : కన్నెరికంచేశావా ?

గంగన్న : మరేమీ ప్రమాదంలేదు....ముసలి వంటమ్మాయి .... కురుంబా విలాస్ కూడు వేదు తగిలి మరి స్వయంపాకం చేతకాక ..

కొత్తమనిషి ; ముసలిబడుగూ .

గంగన్న : నలభై దాటిన తర్వాత, అదే బాటను కళ్ళు నెత్తినెట్టుకుని నడిచావా, మహా ప్రపాతంమీదికి విడుస్తుంది బాట- కనక- వెనక్కి మళ్ళె సాహసముండాలి పో వెనక్కి- చేతయినంతవరకూ, పోగలిగినంతవరకూ- అతి....అతి జాగ్రత్తగా నిదానంగా, చూడు వచ్చేశాం, యిదీ మాయిల్లు, ఎంత పనితనంగా తయారుచేశా ననుకున్నావ్ ? రా చూద్దుగాని.

కొత్తమనిషి : అతి - అతి - జాగ్రత్తగా ... పనితనంగా... చిన్నికొంప మెట్లు . . బుజ్జి అరుగు.... ఒరే గంగడూ, నవ్వు అతిశయోక్తి అలంకారమంత ఘనుడివి. తరతమ విభేదాల్లో విత్యం తను మంతటివాడివి. సాధారణాలకన్నా స్వల్పాలైన యీ బొమ్మరిళ్ళలో పిచ్చితండ్రీ నాకళ్ళకి నీళ్లు ...

గంగన్న : సరిసరి ఈపరిస్థితుల్లో ఈ దుర్భర జీవితంలో రాజీపడాలి; జీవితాన్ని లాలించి యీ బొమ్మరిళ్ళకైనా అతుక్కునిపోవాలి; లేకుంటే మహాకాయుడినని విర్రవీగుతున్న మానవుడిజుట్టు పట్టుకుని వంచి. మరుగుజ్జును చేసివేస్తుంది జీవితం. నాలుగడుగుల గుంటలో పూడుకు పోవడం నాకిష్టంలేదు.

కొత్తమనిషి : అంటే మనిషి ద్విపాద జంతువుగావుండడం నీ అభిమత మన్నమాట- ఓరి బాబో రెండుకాళ్ళమీద నుంచోడానికి భగీరథ దంతటి కోతిపట్టువాడికి సయితం దుర్ఘటమై పోతోంది. ప్రకృతిని విశృంఖలంచేసి, నీదారి నీదిపొమ్మని విడిస్తే. మనం చతుష్పాదాల మవుతాం. ఎంతహాయిగా నుంచోవచ్చు! మంచి మంచి బేలెన్సు! కాళ్ళతో పాడడం నాకెంత ఇష్టమో నీకు తెలీదు.... ఈ బూటక నారి కత మనని నాశనందేస్తోంది. నేనేకనక చతుష్పాద జంతువునైవుంటే అతిలోక సుందరమైన వన్య మృగావతారం అడిగివుందును. నీ నోటినుంచి వచ్చిన ఆ అసహ్యపదజాలాని కంతటికీ పారి తోషికప్రాయంగా వెనకకాళ్ళతో తాపులు ప్రసా దించియుందును. ఈ వెర్రెంలెదుకు అప్పసప్ప లెందుకు యీ గాభరా వ్యవహార జంజాటన లెందుకూ అవి?

(అసలుతమాషా యేమిటయాఅంటే యింత తియ్యగా కలుపుగోలుగావాగే యీ కొత్తమనిషి పేరేమిటో అతనితో పరిచయ మెక్కడో గంగన్నను గుర్తులేక తికమక పడుతున్నాడు కాని ప్రయోజనం శూన్యంగా, స్నేహితు లందరిపేర్లూ మననంచేసికున్నాడు కాని లాభంలేదు. మాటల మధ్య పేరులాగాలని గంగన్న ప్రయత్నం)

గంగన్న : ఏమమ్మో.... ఏమమ్మా! ....

వంటమనిషి ; అయ్యా వస్తిని!

(తలుపుతీసిన చప్పుడు)

గంగన్న : ఆఫీసు కెళ్ళలేదమ్మా- స్నేహితుడు వచ్చాడు కనక యిద్దరికీ తయారుచెయ్. భద్రం మా స్నేహితుడితో కూడిన వ్యవహారం. అతనిపేరు సామాన్యంకాదమ్మో....

కొత్తమనిషి అకటవికట విద్వజ్జన వీరభోగ వసంతరాయలుంగారు... ఎవడికిపట్టింది నాపేరు. ఏమమ్మా వంటలవలలాంకమ్మా నాపేరు వింటేనే అధర్మం- మోసం- శిష్టశిక్షణ- దుష్టరక్షణచేస్తున్న ప్రభుత్వంవారికి- షాహుకార్లకు- జమీందార్లకు హడల్! నా భార్యను తప్పించు. నా పేరంటే ఆమెకు చాల మమకారం... రాగంగా నీ సరుకూ సరంజామాలన్నీ ప్రదర్శింతువుగావి. త్వరగా దాణా తయారుచెయ్ మాయమ్మా యీ గుర్రాలకు.

## రంగం ౨

(పఠనాగారం కుర్చీలో కూర్చున్నారు యిద్దరున్నూ.)

(గంగన్నకు ఆరాటం యింకా యెక్కువయింది. అన్ని స్వవిషయాలు కుటుంబ రహస్యాలు మాట్లాడిస్తున్నాడు. ఒక్కొక్క ఫోటో కేసిచూసి వాళ్ళగురించి ఒక్కొక్కలెక్చర్ దంచుతున్నాడు.)

కొత్తమనిషి : మీ భావమరిది లాంటివాడు నాకు లేకపోయెగదా అని దిగులునాకు, మావాడు అచ్చం కంసుడనుకో

గంగన్న : చెల్లెల్ని బాగచూడడా?

కొత్తమనిషి నేనంటే వాడు మండిపోతాడు. ఈకష్టకాలంలో ఆదుకోవచ్చుకదా వుహుం వాడా ?

గంగన్న . మరేమీ అనుకోకు- పాడు మతి మరుపు- అతని పేరేమిటన్నావ్?

కొత్తమనిషి: మధ్యలో వాడి పేరెందుకు? నీకు తెలీదేమో పోనీలే! ఏంచేశాడో తెలుసా? మీ అన్న పరాయిమనిషి అయితే యేమిగావి పుణ్యాత్ముడు స్వయంగా నావిషయాల్లో శ్రద్ధ

తీసుకున్నాడు. కాని మా బావమరిదిగాడు అదు కున్న పాపానకూడా పోలేదు. ఎక్స్ఛేంజి బిల్లుల మీద సంతకమయినా తగలేశాడుకాదు.... నామీద గొంతుదాకా మంట వాడికి.... కారణంతెలుసా? ఈ నా పాడుఅందం ముసలిపీనుగ నయినప్పటికి పాపం వాడిచెల్లె అమాయకంగా నన్నుకోరింది: మంచిదేకాని మాయమర్మం కిటుకూ కీలకం తెలీదు.. నేనేం చేయగల్గను?.... విషం మింగింది.."

గంగన్న: "చచ్చిపోయిందా యేమిటి కొంప దీసి?"

కొత్తమనిషి: "లేదు వాంతిచేసుకుంది- ఆదే నయమయింది ఆ ట్రేజిడీ తదనంతరం వాడి గుమ్మంపైపుకూడ కాలు మెదపడం పడలేదు.... భగవాన్ తిండివుందా లేక పస్తు....?"

## రంగం 3

(ఫోంచేస్తున్నారు. తను గుంటూరులో యెరి గిన వాళ్ళవీళ్ళ పేర్లుఅడిగి ఆలాగయినా వీడి పేరు తెలుసుకుందామని గంగన్న విశ్వప్రయ త్నం చేస్తున్నాడు.)

గంగన్న: "చూడు వల్లభరావు- ఆం వల్లభరావే ఇన్‌కమ్‌టాక్సుఆఫీసరు తెలుసా? వాడి పెళ్ళాం బహు రూపసి, వాడి చెల్లెలు మాత్రం తాటకి.... ఇంకా గుటూరులోనే వుంటు న్నారా? ఏమొచ్చింది, ఎందుకలా నవ్వు తావ్? అరే నవ్వుతావెందుకు?. తాటకిమోస్తరు వుంటుందంటే అంతవెటకారమా?... నేనే పొర బడ్డాననుకో .. అయినా—?"

కొత్తమనిషి; ఆగుబాబా కొంచెంపేపాగు.... పొరబోయింది. (దగ్గి మళ్లీ నవ్వుతాడు) అవు నలాగే వుంటుంది కుంభకర్ణుడి ముక్కంత ముక్కు.... ముక్కురంధ్రాల్లోకనక తొంగిచూస్తే మెదడుకూడ అవుపిస్తుంది.... అలాంటిదాపిల్ల."

గంగన్న: "పిల్ల!.... ఏపిల్ల?"

కొత్తమనిషి; "మాపిల్ల.... మావిడ (మళ్లీ నవ్వుతాడు)....(నిట్టూర్చి).... అమ్మబాబో చంపే శావ్ ... వెర్రిగంగూ జీవితంలో అజ్ఞాతంగా వీర ఘట్టాలున్నవి కాళిదాసు దిగివచ్చినప్పటికీ వీటిని చిత్రించలేడు"

గంగన్న: అవునవును! అర్థమయింది"

కొత్తమనిషి: "నీ మొహమయింది అర్థం. నాకు అన్వయించుకుంటున్నా ననేగా నీ వుద్దేశం? నేను విక్టిమ్‌ని. హీరోనుకాను। ఛీఛీ మా మరదలు లక్ష్మీకుమార్ పెళ్ళాం ఆవిడే హీరోయిన్ కొద్దిగావిను! స్టుపిడ్ యిడియట్..."

గంగన్న: "నేనా?"

కొత్తమనిషి: "నేను నేనయ్యాను మహా పురుషా' లక్ష్మీకుమార్‌ను పెళ్ళిచేసుకోబోతున్న దని నాకు తెలియవచ్చినంతవరకూ నన్నుప్రేమిస్తు న్నదని ఆత్మవంచన చేసికున్నాను.... ఏం జరిగిం దనుకున్నావ్? నిస్స్వార్థత్యాగశీలానికి నిదర్శనం, లక్ష్మీకుమార్ పనినటించి వాకిలి దాటుతోడూ- లేకుంటే దాటడంకూడ నటిస్తాడు. ఆమెకు తెలుసు- తెలిసికూడ నన్ను లోనికి ప్రవేశపెడు తుంది. మళ్లీ అతను వచ్చేసరికి భయపడిపోయి నట్లు నటించి- ఆ తాటకిలాంటిదన్నావో, ఆవిడ గదిలోనికి నెట్టివేస్తుంది ఢాక్కమని... ఆతాటకి కన్య వణికిపోయింది.... అన్నగారి గౌరవం నిలబెట్టేందుకు ఆత్మత్యాగానికి సయితం సిద్ధ మయింది .. వీరభద్రుడై చొరబడ్డాడు లక్ష్మీ కుమార్... మిగతని నువ్వే వూహించుకో ...."

గంగన్న: "అవుగానీ నీ బుర్రంతా ఏ మయింది సమయానికి?"

కొత్తమనిషి: నా అప్పుపత్రాలన్నీ వాడి చేతిలోవున్నవాయిరి వెధవపన్నాగం! జరిగింది జరిగింది. పాడుపీడ నా సొంతంగా పది రూపా యలు నాకులేవూ మరి వుండబోవు. నాకు పెళ్ళి చేసుకొందామనే వుద్దేశమూ లేదు"

గంగన్న : "ఏమిటీ? ఆమెను చేసికున్నావుగా?"

కొత్తమనిషి ; "కాదుకాదు ఆమే నన్ను కట్టుకుంది ఆమెకు పెళ్లిచేశారు. మొహమోటం లేకుండా ముందేచెప్పా నామెకు- "ఏమన్నా ఫలానాఫలానా పేరుగల నాకు భార్యవు కావాలని కదూ మీకోరిక; కనుక ఫలానాఫలానా ఫేరుగల నేను నాపేరును మీకు తగిలిస్తాను ఫలానావాడి పెళ్ళాం అని అనడమే మీకు కావలిస్తే అలాగే వుండవచ్చు..."

గంగన్న ; అప్పుడామె యింటిపేరు ఆచంట వాళ్ళు... ప్రస్తుతం?"

కొత్తమనిషి : "బాగుంది ప్రస్తుతం మా యింటిపేరే ఆమె దీని!"

గంగన్న : "అలాక్కాదు; యిటు చూడు హాయిగా యీావుదయం మాటల్లో గడిచిపోయింది, కాని క్షమించు మరచిపోయానునీపేరు"

కొత్తమనిషి : "నాపేరే?.... భాణీ వెందుకు గాని నిజంచెప్పు గుర్తులేదూ?"

గంగన్న : మరేమి అనుకోవద్దు చూచినట్లు కూడ గుర్తులేదు "

కొత్తమనిషి "సరే సరి వెర్రిగంగూ, చాలా శమ ఇుచ్చాను క్షమించు పోయివస్తానూ?"

గంగన్న : "పేరుచెప్పందే అడుగుమెదిపేందుకు వీల్లేదు, బుర్ర పగలగొట్టుకున్నాను పేరుకోసం: చెప్పి మరివెళ్లు!"

కొత్తమనిషి : చంపు, అయినా చెప్పను."

గంగన్న · "నాయువ కదూ, మంచివాడివి కదూ, చెప్పు.... మునలితనం బుద్ధి మాంద్యం "

కొత్తమనిషి "సరినన్నా అడుగు, చెబుతారు."

గంగన్న · చూడు పేరు మరచిపోయి నప్పటికి, యింతసన్నిహితంగా సమీప బంధువులాగ ఆదరించానుకదా, పేరుచెప్పిపోవూ?"

కొత్తమనిషి ; "ముడియాడు, కొన్ని రోజులకు బానంతట అదే స్ఫురిస్తుందిలే "

గంగన్న : "అయితే పో .. పో....!"

కొత్తమనిషి: "సరిగాని చిన్నిచిట్టి పొట్టిముద్దరేపేవెడతా నూరికి."

గంగన్న : "పేరుచెప్పందే?"

కొత్తమనిషి ; "పేరులోన యేమి పెన్నిధి గలదయా, విశ్వనాభిరామ వినురవేమ! అన్నాడు పెద్దవాడు; శేషప్పయ్యరు కూడ "వాట్సిజనేమ్?" అన్నాడు కనక క్షమించు, వస్తానూ (నవ్వుతూ వెడిపోతాడు.)

(పిరాండెలో కథ "ఫ్రెండ్స్"ఆధారంగా)

